Regd. No.
H NL. 18
సంపుటి: 56
సంచిక: 3

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

18-1-85
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

# సీట్ల సర్దుబాటు చర్చలకు నాయుణ్ణి బి. జె. పి. పిలువలేదా?



శాసనసభ ఎన్నికలలో సీట్ల సర్దుబాటుకు సంబంధించి ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు నిర్ణయాలు చూస్తుండడంతో అంతకాలంగా ఆయనను సమర్థిస్తున్న మిత్రపక్షాలు అయోమయంలో పడిపోయాయి. శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశంపార్టీతో పొత్తు కుదుర్చుకుని కనీసం పదిసీట్లకైనా పోటీచేయాలని మిత్రపక్షాలు అనుకున్నాయి. అయితే ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు కొత్తవాళ్ళకూ ఎక్కువ సీట్లను మించి మిత్రపక్షాలకు వదిలేదిలేదని అంటున్నందువల్ల మిత్రపక్షాలకేమీ పాలుపోవడంలేదు. కనీసం కొంద ఱు నియోజకవర్గాలలో అంకితభావం గల పార్టీ కార్యకర్తలు కలిగిన కమ్యూనిస్టుపార్టీలు అందరికంటే ముందుగా హడావుడిగా 27 స్థానాలలో పని ఒప్పందం కుదుర్చుకోవడంతో మిత్రపక్షంలోని కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు మరింత జరుగుతున్నాయి.

కమ్యూనిస్టులు అంగీకరించినప్పటికి జనతా, బి. జె. పి. పార్టీలు మాత్రం రామారావు ఇవ్వజూపిన స్థానాలకు అంగీకరించకపోవడంతో చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడింది. ఇప్పటికే రెండు పార్టీలు కలిసి మార్క్సిస్టుపార్టీని దుయ్యబడుతున్నాయి. మార్క్సిస్టుపార్టీ కనీసం ఎవరితో సంప్రదించకుండా ఆదరాబాదరగా వెళ్ళి తెలుగు దేశంతో సర్దుబాటు చేసుకోవడం ఏకపక్షంగా ఉన్నదని అంటున్నారు. జనతా పార్టీ 25 స్థానాలు అడగగా రామారావు మూడులేక నాలుగు ఇవ్వడానికిమాత్రమే సంసిద్ధత ప్రకటించారు. ఇందుకు జనతా నాయకులు, కార్యకర్తలలో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. జనతాపార్టీ అండ లేకపోతే రామారావు తిరిగి అధికారంలోకి రావడం అసాధ్యమయ్యేదని; మిత్రపక్షాలన్నింటికి 12, లేక 15 చొప్పున స్థానాలు ఇస్తూ తమకు ఉదారంగా ఇవ్వజూపడం అవమానించడమేనని వారు భావిస్తున్నారు. అవసరమైతే తెగదెంపులు చేసుకొని స్వతంత్రంగా పోటీచేయాలని వారు అనుకుంటున్నారు.

బి జె పి కూడా 25 స్థానాలు కావాలని ముఖ్యమంత్రిని అడగగా ఆయన 11 మాత్రమే ఇవ్వడానికి ఇష్టపడ్డారు. రామారావు తిరిగి అధికారంలోకి రావడానికి రామేంతో సహాయపడ్డామని బిజెపి నాయకులు, కార్యకర్తలుకూడా అంటున్నారు. రామారావు 11 స్థానాలుమాత్రమే ఇస్తే ఎట్టి పరిస్థితులలో అంగీకరించకూడదని, పార్టీకి తగిన కేడర్ ఉన్నందువల్ల విడిగా పోటీచేయడం మంచిదని వారు అభిప్రాయపడుతున్నారు. కనీసం 20 సీట్లయినాయిస్తే వీరికి సంతృప్తి కలిగేట్లు కనపడుతున్నది.

బి, జె, పి, చర్చలలో ఆపార్టీ లెజి సేచర్ విభాగం మాజీనాయకుడైన వెంకయ్యనాయుడు పాల్గొనకపోవడం పరిశీలకులకు ఆశ్చర్యం కలిగించింది. వెంకయ్యనాయుడు పార్టీ నాయకులు తెలుగుదేశంతో చర్చలకు కావాలనే పిలవలేదని తెలుస్తున్నది. లోక్‌సభ ఎన్నికలలో సర్దుబాట్ల విషయంలో వైస్ చైర్మన్ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి అభ్యర్థనపై చేసిన ఆరోపణలు గురించి తెలిసినదే. అప్పటినుండి వెంకయ్యనాయుడు తెలుగుదేశంలో అనుచరులు కొందరిని చేర్పించి వారికి శాసనసభ టిక్కెట్లు ఇప్పిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. బి. జె. పి. తో ఆయన సంబంధాలు క్రమేపీ దెబ్బతింటున్నాయి.

## 'బి. జె. పి. నా రాజకీయ పూపిరి'

## వెంకయ్యనాయుడు

'జమీన్ రైతు' కు వంచిన హైదరాబాదు లేఖలో తెలుగుదేశంతో సీట్ల సర్దుబాటుకు సంబంధించి బి. జె. పి. చర్చలలో శ్రీ ఎం. వెంకయ్య నాయుడు పాల్గొనకపోవడాన్ని గూర్చి వ్రాస్తూ ఆయన చివరకు తెలుగు దేశంలో చేరబోతారేమోనని బి జె పి స మాచారాన్ని గూర్చి నెల్లూరులో వున్న వెంకయ్యనాయుడుగారిని 17 తేదీఅడుగగా ఆయన నిశితంగా ఖండించారు. "బి జె పి నాకు రాజకీయంగా పూపిరివంటిది. నేను దాన్ని వదలిపోయే ప్రశ్నే లేదయినదని" అన్నారాయన. అంతేకాదు "నా అభిప్రాయాలకు ఆశయాలకు అనుగుణమైన పార్టీ దేశంలో బి జె పి. తప్ప మరొకటిలేదు" అని ఆయన స్పష్టం చేశారు.

తెలుగుదేశంతో చర్చలలో తాను పాల్గొనక పోవడానికి ప్రత్యేకకారణమేమీ లేదంటూ. పార్టీ అధ్యక్షుడు శ్రీ బంగారులక్ష్మణ్ కూడా పాల్గొనలేదన్న విషయం గుర్తుచేస్తూ. తమపార్టీ పక్షాన రాష్ట్ర శాఖ బంగారు లక్ష్మణ గారలు మాత్రం పాల్గొంటున్నారని వెంకయ్య నాయుడు చెప్పారు. తమది క్రమశిక్షణగల పార్టీ అని, చర్చలలో ఎవరు పాల్గొన్నా ఎవరు పాల్గొనకపోయినా నిర్ణయానికి తామంతా బద్ధులమవుతామని వెంకయ్యనాయుడుగారు చెప్పారు. పార్లమెంటు ఎన్నికల

—కొరవ 12 పేజీలో

తె దే తో సీట్లసర్దుబాటు చర్చలకు వెంకయ్యనాయుడిని ఎందుకు పిలవలేదని బి జె పి నాయకులను అడిగితే ఎందుకు పిలవాలని బ్రా తెలుగుదేశం తరపున మాట్లాడడానికి ఎన్. టి. రామారావు ఉపేంద్రల్ని వుండగా మళ్ళీ వెంకయ్యనాయుడిని ఎందుకు తీసుకొనిపోవాలి అని అన్నారు. ఈ పరిస్థితుల్లో వెంకయ్యనాయుడు బి. జె. పి. లో కొనసాగే విషయం అనుమానమే. శాసనసభ ఎన్నికలసందర్భంలో ఆయన తె. దే. లో చేరితే ఎవ్వరూ ఆశ్చర్యపోవలసిన అవసరంలేదు. ఎందుకంటే తెలుగుదేశం అధికారంలోకి వచ్చినప్పటినుండి వెంకయ్యనాయుడు ప్రజాసమస్యలపై మాట్లాడ్డం తగ్గించారు. తె. దే. ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేక చర్యలను విమర్శించడంలోకూడా వెంకయ్యనాయుడు బాగా వెనుకబడిపోయాడు. అందువల్ల తెలుగుదేశంలో చేరడానికి ఆయనకు అనువైన వాతావరణం ఎప్పటినుంచో నెలకొని ఉన్నదని అంటే అతిశయోక్తి కానేకాదు.

ఈనెల 16, 17 తేదులలో తెలుగుదేశంతో బి జె పి, జనతాపార్టీలు ఢిల్లీలో తిరిగి చర్చలు జరపనున్నాయి, బహుశా సంతృప్తికరమైన రీతిలో ఒప్పందం కుదరవచ్చుననే అనుకుంటున్నారు.

——

## హైదరాబాదు లేఖ

దేశంతో 12సీట్లకు ఒప్పందం కుదుర్చుకోవడంవల్లమిగతాపార్టీలకు తెలుగుదేశంతో బేరం ఆడే శక్తి పోయిందని వారు విమర్శిస్తున్నారు. సి పి ఐ. కూడా ఇదే రకమైన విమర్శచేస్తున్నది. సంతృప్తికరంగా ఒప్పందం కుదరకపోతే తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా పోటీ చేయాలని సి.పి.ఐ నాయకులు అనుకుంటున్నట్లు తెలుస్తున్నది. అయితే సి. పి. ఎం. అందరికంటే ముందుగా వెళ్ళి హడావుడిగా ఒప్పందం కుదుర్చుకోవడంతో ఆ మొక్క ఒకరం విడిపోతే ఇందిరా కాంగ్రెస్ కు సహాయపడడానికి గాను మిత్రపక్షాలనుండి విడిపోయిందని సి. పి. ఎం. ప్రచారం చేస్తుందని భయపడి సి. పి. ఐ. నాయకులు విడిగా 15 సీట్లతో సరిపెట్టుకున్నట్లు చెబుతున్నారు.



# పాత అప్పులు తీరలేదు; కొత్తగా ఎవరిస్తారు?

— సన్నకారు రైతు నిర్వచనాన్ని పదెకరాల పరిధికి పెంచాలి
— తీర ప్రాంతంతో పంటల బీమా పథకం ప్రవేశ పెట్టాలి.
— తుఫాన్ బాధిత రైతుల బ్యాంకి అప్పులు మాఫీ చేయాలి
— బంగారు అప్పులమీద వడ్డీ రేటు తగ్గించాలి

రైతులంటే అసహాయులు, అన్నార్త హీనులు అనేలాగయింది. రైతంటే అక్కడ నెల్లూరు జిల్లా రైతాంగాన్ని ఉద్దేశించినమాట. నెల్లూరు జిల్లా రైతు లోట్టాల్లోకేకాదు, దక్కించుకునేవారుకూడా. ప్రకృతికి అతిసమీపం ఎప్పుడూ వీళ్ళే. ఎక్కడో పిడుగుపడినా ఇక్కడ కిలో మీటర్ల దూరంలో బంగాళాఖాతంలో

1984 లో రెండుసార్లు వెల్లువలు, గాలి వానలు. ఆ రైతు తీవ్రంగా దెబ్బతిన్నాక మిగిలే దేముంది? ప్రభుత్వం అండతో చేయూత చూపిస్తుందనుకుంటే, వాస్తవంలో సహాయం ఎక్కడ అందుతుంది. 1982 లో విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా, జిల్లాకువచ్చి రైతు పరిస్థితి విచారించారు. పెద్దమొత్తం సహాయం

చుట్టూమీద రోకటిపోటయింది రైతు పరిస్థితి.

ఎన్నో సహాయాలంటూ ప్రకటనలొచ్చాయి. కానీ ఇంతదాకా రైతుకు చిల్లిగవ్వ ఇవ్వడం జరగలేదు. ఎరువులు వగైరాలకు అప్పులిస్తామన్నారు. అది అంతటా జరగడంలేదు; అందరికీ అందడంలేదు. గూడూరు ఏవి

## ఒక మధ్యతరగతి రైతు ఆవేదన

వాయుగుండం ఏర్పడితే, అది ఇంకెక్కడికీ పోదు. ఇంకెవరి మీదికిపోదు. మరెవరి ప్రాంతంలోనూ తిరుగుపెట్టదు. నెల్లూరు జిల్లామీదికే వస్తుంది. ఇన్నివందలమైళ్ళ పెను తుఫానుగా వస్తుంది - నెల్లూరు జిల్లా ఎక్కడ, నెల్లూరుజిల్లా రైతు ఎక్కడ. అవి: వరదవచ్చినా వెల్లువొచ్చినా, గాలి వాన అయినా, ప్రకృతి ప్రకోపం ఏమి అయినా- మొదటి దెబ్బ రైతుకు; కోలుకోలేని దెబ్బ, చావుదెబ్బ అది.

తగిలినకాలికే తగులుతుందన్నట్లు, పగబట్టి దెబ్బతీసింది నెల్లూరుజిల్లా రైతాంగాన్ని ప్రకృతి. 1979లో పెనుతుపాను; 1982 లో మరొక ప్రకృతి బీభత్సం;

వర్ణించలేదారు. నిజానికి అది అసలు జరిగిన్నంటే రైతుకు ఎంతోమేలు జరిగి వుండేది, కానీ నెల్లూరు రక్షణ ముందే ఆయన ప్రభుత్వం పోయింది. అన్న రాజ్యం వచ్చింది. అన్న రాజ్యంలో రైతుకు సున్నా మిగిలింది. ఉప్పు పప్పు వాడు తప్ప సహాయంలేదు; వాగ్దానాలు, వాగ్దానాలమూటలు. ఆదుకునే దిక్కు లేదు.

1984 నవంబరు తుపానులో రైతుకు జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. అసలు ఆ సంవత్సరమంతా రైతుకు కాలంచిమోసాన్నట్లుంది. ఫిబ్రవరిలో వెల్లువలు, ఆ తర్వాత తుంగ్రో వైరస్ తెగుళ్ళు, నవంబరులో గాలివాన, గోరు

జన్‌లో సన్నకారు, లాభసారు అనే తేడా లేకుండా రైతులందరికీ 75 శాతం సబ్సిడీతో అప్పులిస్తామన్నారు. పెద్ద రైతులకు మెట్టరైతే 5 ఎకరాలకు, మాగాణికి రెండున్నర ఎకరాలకు ఈ సబ్సిడీ యిస్తామన్నారు ఇతర ప్రాంతాల్లో సన్నకారు, చిన్నకారు రైతులకు యధా ప్రకారం సబ్సిడీతో అప్పులిస్తామన్నారు. ఇసుకమేట వేసిన పొలాలకు ఎకరాకు ఐదేసివేలు యిస్తామన్నారు, నిమ్మతోటలకు ఎకరాకు రు2500లు; అరటి తోటలు వగైరాలకుకూడా సహాయం అందజేస్తామన్నారు. కానీ ఇంతదాకా ఈ సహాయం మాటల్లోనేవుంది అక్కడక్కడా ఎరువులిస్తున్నట్లున్నారు. కానీ

అవి అందరికీ సక్రమంగా అందడం లేదనే ఫిర్యాదులొస్తున్నాయి.

అసలీ పరిస్థితులలో ఈ వడ్డీలు అప్పు ఇచ్చినా రైతు సంతసించడు అది కొనగలిగినదేది మౌలికమైన సమస్య. పాత అప్పులున్నాయి అవి తీరకుంటే కొత్త అప్పులివ్వగలరు. 1979 నుండీ వరసగా ప్రకృతి వైపరీత్యాలకు గురి అవుతున్న రైతులు, చేసిన అప్పు తెల్లాతీరుస్తారు?

రైతు పరిస్థితి ఏవిధంగావుందో, వాకాడు తాలూకా మొంగనూరు రైతు శ్రీ టి వెంకటకృష్ణారెడ్డి స్టేట్‌బ్యాంకుకు వ్రాసుకున్న లాగుచూస్తే అర్థమవుతుంది. ఆయనకు ఎకరా 78 సెంట్ల నిమ్మతోట వుండట. 1979 మే నెలలో తుపాను తీవ్రతానికి ఆ నిమ్మతోట దెబ్బతిన్నదట. దానికి అప్పట్లో గూడూరు వ్యవసాయాభివృద్ధి బ్యాంకు రెండువేలు అప్పు ఇచ్చిందట. అమొత్తాన్ని వాయిదాలమీద చెల్లిస్తున్నాడట.

ఇంతలో 1982 అక్టోబరులో మరొక పెనుతుపానుకు నిమ్మతోట ఇంకొకసారి దెబ్బతిన్నది. ఈసారి ఆయన విద్యానగర్ స్టేట్‌బ్యాంకునుంచి నాలుగువేలు అప్పుచేసి, తోట బాగుచేసుకున్నాడు. మళ్ళీ చెట్టు చిగురించి ఫలితాన్నిచ్చే స్థితికి వచ్చేసరికి తిరిగి నిరుటి నవంబరులో తుఫానుకు అన్నీ కొట్టుకుపోయాయి.

ఈ బ్యాంకు అప్పులు ఏవిధంగా తీర్చాలి ఆ రైతు?

నిమ్మతోట విషయం అట్లావుంటే, వరిపైరు దుస్థితి మరీ దారుణంగా వుంది, ఆ రైతు బ్యాంకులు క్రాప్ లోన్ తీసుకొని క్రమంగా చెల్లిస్తున్నారట. నిరుటి ఫిబ్రవరిలో వెల్లువల్లో మొలకలు, ఐ ఆర్ 20 విపరీతంగా దెబ్బతిన్నాయట. తర్వాత మే నుంచి సెప్టెంబరు దాకా తుంగ్రో వైరస్‌తో మరింత నష్టం వాటిల్లింది. అందువల్ల బ్యాంకు వాయిదాలు చెల్లించలేకపోయాడట. అక్టోబరులో అప్పు వసూచేసి మొలకలు సాగు చేశాడట, ఐ ఆర్ 20 నారుపట్ల పోశాడట, అంతా నవంబరు తుపానుకు కుళ్ళి పెట్టుకుపోయింది.

పాత అప్పులే తీరలేదు. మళ్ళీ ఇప్పుడు ఐ ఆర్ 20, పేసెనగ సాగు చేయాలంటే అప్పు ఎవరిస్తారు? క్రాప్ లోన్ తీర్చలేదనే కారణంతో బ్యాంకు అప్పు ఇవ్వడానికి నిరాకరించిందట. నగలు కుదువపెట్టి అప్పుచేస్తే అదీ తీరలేదట.

—ఇది ఒక్క వెంకటకృష్ణారెడ్డి పరిస్థితికాదు; ప్రతి మధ్యతరగతి రైతూ ఈ స్థితిలోనే వున్నాడు. చేసిన అప్పుతీర్చే అదృష్టంలేదు; కొత్తగా అప్పుపుట్టే అవకాశంలేదు. ఈ పరిస్థితుల్లో వెంకటకృష్ణారెడ్డి కొన్ని సూచనలు చేస్తున్నారు.

—కొనసా 11వ పేజీలో




# తుమ్మగుంటప్రాశస్త్యం

**ఊరూ - పేరు**
**తావింటపర్తి కృష్ణరావు**

ప్లేస్‌నేమ్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (Place names Society of India) ఐదవ అఖిలభారత సదస్సు ఈ నెల మొదటివారంలో నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగింది. ఊళ్ళ పేర్ల చరిత్ర పరిశోధన లక్ష్యంగా 1978 లో స్థాపించబడిన సంస్థ ఇది. మూడురోజులు జరిగిన ఈ సదస్సులో మహారాష్ట్ర కర్ణాటక, కాశ్మీర్, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్ నుండి ప్రతినిధులు పాల్గొన్నారు. సమగ్రాంధ్ర సాహిత్య పరిశోధకులు శ్రీ ఆరుద్రకూడా పాల్గొన్నారు.

నెల్లూరు ప్రతినిధిగా నేను ఈ సదస్సుకు హాజరయి, మనజిల్లాలోని కొన్ని ఊళ్ళపేర్ల గురించి- ఇటీవల 'జమీన్ రైతు'లో ప్రచురించినవి- వివరించాను. ఆనాటి సభను అధ్యక్షించిన శ్రీ మాధవన్ కుట్టి, డక్టర్ కె వేరిగౌడ తదితరులు 'జమీన్ రైతు'లోని ఈ శీర్షికను ప్రశంసించారు. ముఖ్యంగా ముసునూరులు, అంగాటిపాలు అక్కంపాడు వివరణలు బాగున్నాయంటూ, వాటిని తమ సంఘం తరఫున వెలువరిస్తున్న పత్రికలో ప్రచురిస్తామని తీసుకున్నారు.

○ ○ ○

గ్రామ నామాలలో కొన్ని చారిత్రక ప్రాధాన్యం గలవికాగా, మరికొన్నిటికి సహజంగానే పేర్లు ఏర్పడుతుంటాయి, చెరువు పక్కన ఏర్పడిన గ్రామానికి చెరువుపల్లె; కొత్తగా ఏర్పడిన ఊరికి కొత్తపల్లె, లేక కొత్తూరు; గుంట ప్రక్క గ్రామానికి గుంటపల్లె వగైరా పేర్లు సహజంగా వచ్చినవే.

అవిధంగానే తుమ్మగుంట- తుమ్మ చెట్లు వాటిప్రక్కన గుంట వుండటంతో దానికా పేరు వచ్చింది. కృష్ణదేవరాయలు పాలనలో తమిళప్రాంతం నుంచి వచ్చి నెల్లూరు మండలంలో స్థిరపడిన ఒక బ్రాహ్మణశాఖకు తుమ్మగుంటబ్రాహ్మణులనే పేరు వచ్చింది.

శ్రీ ప్రవర్తి సదీతిరావ అయ్యవార్లను ఆదరించే కొన్ని బ్రాహ్మణకుటుంబాలు కృష్ణరాయలు ఆస్థానం చేరాయి; కృష్ణరాయలు తన దిగ్విజయ యాత్రలో వంటి

—కొనసా 10 పేజీలో

# నెల్లూరు వాకిళ్ళల్లో

## విహారిక్షకుడు

జి. వి. అపనీతి

కక్షకక్షలుగా, కహావిధాలుగా బహు ముఖాలుగా విస్తరిస్తున్నది. అవి అదే వనే ఇక్కగోయందా అనిపిస్తున్నది తీరా చెప్పు. శీసుకోవాలికూడా హద్దు వర్ల చేత దిలం పడలవలసి స్తే కీర్తి ఎంతగా వ్యాపిస్తుందో ఊహించండి.

వర్తకాలైతే మంచి; చెడుంటే పాప వర్తక తప్పదు.

### అధికారివర్గం

నెల్లూరు ఆర్. డి. ఓ. శ్రీ కె. నాగేశ్వరరావు లాయర్ విశేషణా చిద్ది కలెక్టరుగా లాలం పెట్టుకుంటిరి అయ్యారు ఆయన స్థానంలో పెరిస్టేరియల్ నుండి డాక్టర్ ఎ. నాగేశ్వరరావు ఎం.ఎస్‌సి., పిహెచ్. డి. నియమింపబడినారు.

ఇకలీ ఆయన నాగేశ్వరరావు సంగతి ఏమి చెప్పమంటారు? చీవన కుదుః డాక్టర్ నాగేశ్వరరావు యువకుడు. డై రెక్టు రిక్రూట్ ఇటు.

ం ం ం

నెల్లూరు ల్యాండ్ రిఫామ్ తాసిల్దారు శ్రీ వి. వి. మోహన్ నాయుడుపేట తాసిల్దారుగా మార్చబడినారు.

### మరొక డాక్టరేట్

విద్యానగర్ కాలేజి తెలుగులెక్చరర్ శ్రీ మందిరంపాటి ప్రకాశ్యాలజనేయులుకు వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పిహెచ్‌డి డిగ్రీ ప్రదానంచేసింది. విశ్వనాథ సకలాశిల్పము అనే అంశంపై ఆయన ఈ శోధక వ్యాసం సమర్పించారు.

### సభలు

లయన్స్ క్లబ్ ప్రాంతీయ సమావేశం 20 తేది టౌన్‌హాల్‌లో జరుగుతుంది. వం 'పెద్ద సింహం' రానున్నారు.

ం ం ం

వ్యర్థియ తేదీల వెట్టారిరామరెడ్డి జయంతి 20 తేది, వేదం వెంకట్రాయ శాస్త్రి జయంతి 21 తేది టౌన్‌హాల్ రీడింగురూములోను; 27తేది రామాయణ ప్రశస్తి సభ టక్కీవాహాలులోను జరుగుతాయి, రెడ్డి జయంతిలో శ్రీ వి. ఎన్. రాఘవన్, శాస్త్రిగారి జయంతిలో వేదం వెంకటాచలశాస్త్రి రామాయణ ప్రశస్తిలో శ్రీ మోక్ష ఇవాప్రసాదరావు ప్రసంగించి పన్యాసాలుచేస్తారు. వర్ధమాన సమాజం ఈ సభ నిర్వహిస్తుంది.

### మరణం

గూడూరు మైకా మిత్రుడు శ్రీ బండి వెంకటరెడ్డి (85) 14తేది వృద్ధాప్యంలో దివంగతులైనారు. వారి కుటుంబానికి మా సానుభూతి.

### నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలకులు | పాతవి | 1400.00 |
| .. | (కొత్తవి) | 1250.00 |
| మసూరి | .. | 1300.00 |
| ఐ. ఆర్. 20 | | 1350.00 |
| 2508 | | 1350.00 |

మిల్లర్ల పరిభాషలో ఇవన్నీ 'క్లాస్' క్వాలిటీ ధాన్యంరేట్లు.

—



### పట్టాభి స్మృతి

ఎం. ఎల్. ఏ. గా, సమితి అధ్యక్షుడుగా, ఎల్. ఎం. బి. ప్రెసిడెంటుగా, విజయశీలురైన ... కాంగ్రెస్ వాదిగా ... ప్రజాసేవా రంగంలో ... కొండాపురం సమితిలోని ఉప్పలపాడుకు చెందిన శ్రీ ... పట్టాభి రామస్వామిచౌదరి (68) కొంతకాలంగా అస్వస్థులుగా వుంటూ 10 తేది ఉదయం స్వగ్రామంలో కన్నుమూశారు.

ఆయనకు భార్య, ... కుమారుడు, ముగ్గురు కుమార్తెలు వున్నారు. ఆయన రెండవకుమారుడు రమేష్ (22) లివర్ వ్యాధితో 6 తేది మరణించాడు.

పట్టాభి కపటంలేని మనిషి, కర్తవ్య నిర్వహణలో ... కాంగ్రెస్‌వాదిగానే వుండిన పెద్దమనిషి. పట్టాభి కుటుంబానికి మా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాము.

# కోవూరు రైతులపై తె. దే. 'నీళ్ళవల'?

వెంకటాచలం సమితిలో రైతులను ఎరువుల 'ఎర' వేస్తుంటే, కోవూరు తాలూకా తె. దే. నాయకులు రైతులపై నీళ్ళ 'వల' విసురుతున్నారట. రైతులందరూ తమ పక్షంగా వోటువేస్తే కలిగిరి రిజర్వాయరు నీళ్ళను రెండవ పంటకు ఇప్పించగలమని వాగ్దానం చేస్తున్నారట.

కలిగిరి చెరువు నీటిని జోనల్ పద్ధతి క్రింద రొటేషన్‌గా విడుదలచేస్తుంటారు. ఇప్పుడు ఈ ప్రకారం అల్లూరు పురిణి అందావూరు చెరువులకు నీళ్లు ఇవ్వవలసి వుంది. అయితే అల్లూరు స్థానంపై ఇంకా ఆశవదవని పెద్దల రైతులను పిలువనంపించుకుని, తెలుగుదేశానికి ఓట్లు వేస్తామని గట్టిహామీ ఇస్తే రెండవ పంటకు నీళ్లిస్తామని వాగ్దానం చేస్తున్నారట.

వీరు చెప్పేదే నిజమైతే, రేటాల కొత్తకాలువ, రేటాల కొత్తలింక్ కాలువలకు రెండవపంటకు నీళ్లు వదలవలసి వుంటుంది అల్లూరు నియోజకవర్గంలోని సగభాగం గ్రామాలు దీనివల్ల లబ్ధిపొందుతాయి, జోనల్ పద్ధతికి భిన్నంగా వీరికి నీళ్ళిస్తే 7, 8, 9 జోన్లకు చెందిన దీకం గుంటపెంచి, గోగులపల్లెవరకు వున్న చెరువులకు సరిగా నీళ్లు పారవు. ఇవి కొన్ని గ్రామాలు.

కాని, తెలుగుదేశం నాయకులకు నియోజకవర్గంలోని సగభాగం పైగా గ్రామాలకు నీళ్ళు ఇచ్చిన కీర్తి దక్కుతుంది. వీరు వస్తున్న ఈ 'నీళ్ళ వలలో' ఇప్పటికే చాలా గ్రామాల రైతులు చిక్కుకపోయారనికూడా చెప్తున్నారు.

అయితే సాంప్రదాయంగా వస్తున్న జోనల్ విధానాన్ని, నీటిసరఫరా పద్ధతు లను పెద్దలెట్లా మార్పుచేయగలరో గలరో అర్థంకావడంలేదు. ఇది పి. డబ్ల్యు. డి. అధికారులు చేయవలసినికాదు. రైతు సంఘాలు, కలెక్టరు తదితరులు కలిసి చేసే పంపకం. ఈ రైతులకు బెజవాడ పాపిరెడ్డిగారి అభయహస్తం కూడా లభించిందని, కొన్ని గ్రామాలకు శాశ్వత నీటిపారుదలం జోన్ క్రింద ప్రకటింప చేయగలనని ఆయన మాట ఇచ్చారని కూడా చెప్తున్నారు. అందులో నిజానిజాలు తెలియవు.

ఎన్నికల దృష్టితో పెట్టుకొని చేస్తున్న ఇటువంటి వాగ్దానాలు "నిజం" కాకుండా చూడవలసిన బాధ్యత కలెక్టరుపైవుంది.


సింహపురీయులందరికీ ఇదే మా స్వాగతాంజలి

జాకీష్రాఫ్, అనిల్‌కపూర్, మూన్‌మూన్‌సేన్ మరియు కిమ్ నటించిన

## అందర్ బాహర్

(హిందీ - కలర్ చిత్రం)

ఉదయం ఆటతో

18-1-1985 తేది పునః ప్రారంభం

## కిరణ్

ఎ. సి. థియేటర్

రంగనాయకులపేట — నెల్లూరు-524 001

